విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం 04 మార్చి 2025

# యం.బి. బి. ఎస్ పట్టాను పొందిన కవలలు



రాజవొమ్మంగి, మార్చి 03, ప్రభాత వార్త

యం. బి. బి. ఎస్ పట్టాను పొందిన కవలలు ( అక్క చెలెళ్లు ) గిరిజన ఆణిముత్యాలు పలువురు అభినందనలను అందుకొన్నారు. రాజవొమ్మంగి మండల వాసులు కావడం విశేషం. వివరాలు ఇలా ఉన్నాయి. తంటికొండ పంచాయితీ ఎర్రంపాడు గ్రామానికి చెందిన ముర్ల రాము (కాకినాడ జిల్లా రవాణా శాఖలో పరిపాలన అధికారి) భార్య సత్యవతి లకు మొదటి సంతానంగా 2000 సం.లో ఇద్దరు కవలలకు జన్మనిచ్చారు. సౌజన్య, శరణ్య లు చిన్ననాటి నుండి ఇంటర్ వరకూ కలిసి చదువుకున్నారు. 2019 సం.లో నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణులై సత్తా సాటారు. దీంతో ఇద్దరికీ ఒకటే ర్యాంకు రావడంతో కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ఐదు సంవత్సరాలు మెడిసిన్ పూర్తి చేసి ఈనెల రెండవ తేదీన రంగరాయ మెడికల్ కాలేజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నరసింహ, విశిష్ట అతిథులుగా జి జి హెచ్ సూపరిండెంట్ లావణ్య కుమారి, రంగరాయ మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, డాక్టర్ శశి, డాక్టర్ మాధవి దేవి చేతుల మీదుగా ఎం బి బి ఎస్ పట్టాలను కవలలు అయిన సౌజన్య, శరణ్యలు పట్టాలను అందుకున్నారు.

# 'ఉపాధ్యాయ' ఎన్నికల్లో శ్రీనివాసులు నాయుడు ఘన విజయం



విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులు లో పి.ఆర్.టి.యు స్వతంత్ర అభ్యర్థిగా గాదె శ్రీనివాసులు నాయుడు ఘన విజయం సాధించారు. ఆయనకు రెండవ ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు తర్వాత 9,237 ఓట్లు లభించగా, ప్రధాన ప్రత్యర్థి ఎపిటిఎఫ్ బలపరిచిన సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కు 8527 ఓట్లు లభించాయి. దీంతో రఘువర్మపై 1967 ఓట్ల ఆధిక్యతతో శ్రీనివాసులు నాయుడు గెలుపొందారు. ఈ ఎన్నికలో 20794 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 20,135 ఓట్లు సక్రమమైనవిగా గుర్తించారు. ఇందులో పిఆర్టియు స్వతంత్ర అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడికి 12,035 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో

## 1967 ఓట్ల ఆదిత్యతో గెలుపు




10,068 ఓట్లు ముందు వస్తే వారు గెలిచినట్లు అవుతుంది. శ్రీనివాస నాయుడుకి మ్యాజిక్ ఫిగర్ కు మించి 1967 ఓట్లు లభించడంతో ఆయన విజయ సాధించినట్లు ప్రకటించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో శ్రీనివాసులు నాయుడు గెలుపొందారు. శ్రీనివాసులు నాయుడు తొలిసారిగా 2007 లో పోటీ చేసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2013 లో జరిగిన ఎన్నికలలో కూడా విజయం సాధించారు. అయితే 2019 లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమి చెందారు. 2019 లో ఎపిటిఎఫ్ బలపరిచిన పాకలపాటి రఘువర్మ విజయం సాధించారు. మరోసారి శ్రీనివాసులు నాయుడు గెలుపొందడంతో, మూడోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు అయింది. రాజకీయాలను పక్కనపెట్టి , ఉపాధ్యాయుల ఐక్యతకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు జరిగిన పోలింగ్ సరళిని బట్టి స్పష్టమవుతోంది. శ్రీనివాసులు నాయుడుకు పలువురు ఉపాధ్యాయులు మద్దతు పలకడంతో ఆయన విజయం నల్లేరుపై నడకగా మారింది. ఈ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థి కోరడ్ల విజయ గౌరీ గట్టి పోటీ ఇచ్చారు.





## 'బ్లూ ఫ్లాగ్' ఘటనపై చర్యలకు దిగిన ప్రభుత్వం

### ఆర్జెడి రమణ, జ్ఞానవేని విధుల నుంచి తప్పిస్తూ ఆదేశం

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త:

ఋషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ హెూదా ఉపసంహరణకు కారణమైన అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటి వరకూ ఆర్జేడీ గా పని చేసిన రమణ , జ్ఞానవేణి ని తక్షణం తప్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. పర్యాటక శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ గా జగదీష్ గేదెలను ప్రభుత్వం నియమించింది.జిల్లా టూరిజం అధికారి గా జి.దాసు ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రుషికొండ బీచ్ లో పరిశుభ్రతను, ప్రమాణాలను పాటించకుండా నిర్లక్ష్యంగా వహించిన సంబంధిత అధికారులనూ ఆ బాధ్యతల నుంచి తొలగించింది. రాష్ట్ర ప్రతిష్ట దిగజారేలా ఎవరు నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఉపాధ్యాయుల తీర్పును శిరసా వహిస్తా

విశాఖపట్నం, మార్చి 3 ప్రభాతవార్త




ఉపాధ్యాయులు విజ్ఞులని వారి తీర్పును శిరసా వహిస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మ తెలిపారు. సోమవారం సాయంత్రం ఎన్నికల కేంద్రం నుండి బయటకు వచ్చినాయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధం లేదని ఆయన చెప్పారు. కేవలం రాజకీయ పార్టీలు తమకు మద్దతు పలికేయని తెలిపారు. ఎమ్మెల్సీగా గెలుపొందిన ఎమ్మెల్సీ అభ్యర్థికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## లక్కబొమ్మల తయారీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

ఎలమంచిలి (అనకాపల్లి ), మార్చి 3, ప్రభాత వార్త :



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లక్కబొమ్మల తయారీలో కొత్త డిజన్లు రూపొందించాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. ఏటికొప్పాక లక్కబొమ్మల తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టరు సోమవారం సందర్శించారు. లక్కబొమ్మల తయారీని పరిశీలించి, హస్త కళాకారులతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు లక్కబొమ్మల తయారీ విధానం, వాడే ముడిపదార్థాలు, ఉపయోగించే రంగులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడుగగా బొమ్మల తయారీకి అవసరమైన అంకుడు కర్ర అవసరం మేరకు లభ్యం కావడంలేదని, సాగును పెంచి, ఫారెస్ట్ డిపార్టుమెంటు ద్వారా డిపో ఏర్పాటు చేసి అందించాలని, వారి వ్యాపారాభివృద్ధికి ఋణసదుపాయం, నైపుణ్య శిక్షణ అందించాలని కళాకారులు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశరాజధాని డిల్లీలో జరిగిన పరేడ్ లో జిల్లాకు చెందిన లక్కబొమ్మల థీమ్ తో కూడిన శకటం ప్రదర్శించబడటం మరియు మూడవ స్థానంలో విజేతగా నిలవడం జిల్లాకు దక్కిన గౌరవమని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రపతి భవన్ లో లక్కబొమ్మల స్టాల్ ఏర్పాటు చేయనుండడం గర్వకారణమని తెలిపారు. లక్కబొమ్మల ఉపాధి రంగాన్ని పోత్సహించేందుకు, అంతర్జాతీయంగా పోటీని ఎదుర్కొనేలా కొత్త డిజైన్స్ రూపకల్పనకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. హస్తకళానైపుణ్యం ద్వారా లక్కబొమ్మల తయారీ రంగానికి, జిల్లాకు మంచి పేరు తెస్తున్న కళాకారులను జిల్లా కలెక్టరు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి కె.శచీదేవి, తహశీల్దారు వరహాలు, ఇతర అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.

## హైవే పెట్రోల్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



ఎలమంచిలి, మార్చి 3, ప్రభాతవార్త:



రోడ్ ప్రమాదంలో గాయపడిన బాధితులకు ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించిన హైవే పెట్రోలింగ్ సిబ్బంది ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు. జాతీయ రహదారిపై రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు 9 హైవే మొబైల్ వాహనాలు పనిచేస్తున్నాయి. వీటి ప్రధాన లక్ష్యం ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్స అందించడం, అత్యవసర సేవలు నిర్వహించడం. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, మార్గదర్శకంలో హైవే పెట్రోల్ పోలీస్ సిబ్బందికి ఇటీవల రోడ్డు ప్రమాదాల సందర్భంలో అత్యవసర ప్రథమ చికిత్స అందించే శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణను అనుసరిస్తూ, ఎలమంచిలి హైవే పెట్రోల్ వాహనం ఎన్జీపాలెం నుండి రేగుపాలెం వరకు నేషనల్ హైవేలో పెట్రోలింగ్ చేస్తుండగా, గర్ దాబా జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనదారుడు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్నారు. తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్న హైవే పెట్రోల్-3 పోలీసులు హెూంగార్డు సూర్రెడ్డి పేరినాయుడు సహాయంతో బాధితుని కాలుకు కదలకుండా కట్లు కట్టి, రక్తస్రావం తగ్గించే చర్యలు తీసుకున్నారు. అనంతరం, సమీప ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలంలో వాహనదారులు పోలీసుల సేవలను ప్రశంసించారు. పోలీస్ యూనిట్ డాక్టర్ తబస్సుం అరా హైవే మొబైల్స్ పోలీసులకు అత్యవసర సేవల శిక్షణ అందించడం ద్వారా మరింత మందికి సహాయం చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం 9 హైవే మొబైల్ వాహనాలకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ హైవే పెట్రోల్-3 ఏ.ఎస్.ఐ ఎల్.రాజారావు, హెూంగార్డు సూర్రెడ్డి పేరినాయుడు లను అభినందిస్తూ, వారి తక్షణ స్పందనకు గుర్తింపుగా నగదు పురస్కారం ప్రకటించారు. బాధితుని కి ప్రాణాపాయం కలగకుండా, తక్షణమే సహాయం అందించడం అభినందనీయమని అన్నారు.



## బ్లూ ఫ్లాగ్ గుర్తింపులో అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త:

రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణలో చోటు చేసుకున్న పొరపాట్లు భవిష్యత్ లో పునరావృతం కాకూడదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం అసెంబ్లీ జీరో అవర్ లో ఆయన మాట్లాడుతూ దేశంలోని 10 బ్లూ ఫ్లాగ్ బీచ్ లలో ఒకటైన రుషికొండ బీచ్ ను సెలవు రోజుల్లో 70 వేల నుంచి లక్ష మంది టూరిస్టులు సందర్శిస్తారని తెలిపారు. బీచ్ లో సీసీ కెమెరాలు, పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, పార్కింగ్ వంటి ప్రమాణాలు సరిగా లేనందున బ్లూ ఫ్లాగ్ గుర్తింపు తాత్కాలికంగా రద్దయ్యిందన్న వార్త ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. గుర్తింపు రద్దవడం వల్ల రుషికొండ బీచ్ కు టూరిస్టుల సందర్శనపై ప్రభావం పడుతుందన్నారు. టూరిజం శాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టినప్పటికీ, ఇలా ఎందుకు జరిగింది, బాధ్యులు ఎవరు అనేది గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. బ్లూ ఫ్లాగ్ కమిటీ గుర్తింపు పునరుద్ధరించేలా బీచ్ లో ప్రమాణాలను పాటించాలని, బ్లూ ఫ్లాగ్ గుర్తింపు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టూరిజం, ఐటీ విశాఖ అభివృద్ధికి రెండు కళ్లని గంటా చెప్పారు.

## ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

విశాఖపట్నం, మార్చి 3 ప్రభాతవార్త

ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు నియమ నిబంధనలు అమలు చేశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పరీక్ష 12 గంటల వరకు జరిగాయి. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లో అనుమతించలేదు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేశారు. కొన్ని పరీక్ష కేంద్రాలకు జాయింట్ కలెక్టర్ కే మయూరి అశోక్ ఆకస్మిక తనిఖీలు చేశారు. 87 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు 40,744 మంది హాజరయ్యారు. వీరిలో బాలురు 21,464 మంది, బాలికలు 19,280 మంది ఉన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులకు గురైన 0891-2567561 సంప్రదించవచ్చునని అధికారులు తెలిపారు.

## ప్రశాంతంగా కౌంటింగ్

విశాఖపట్నం మార్చి 3, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల భద్రత, సాధారణ ఎన్నికల వలే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ బ్లాక్ లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సోమవారం ఉదయం ఐదు గంటలకు ప్రారంభమైంది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఉదయం 5.00 గంటలకు రిటర్నింగ్ అధికారి హరేంధిర ప్రసాద్ మలివిడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించి ఆయా టేబుళ్లకు సిబ్బందిని కేటాయించారు. నిర్ణీత సమయానికి అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో తెరుచుకున్న స్ట్రాంగ్ రూమ్ లను తెరిచారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి భద్రత నడుమ సీళ్లు వేసిన బ్యాలెట్ బాక్సులు కౌంటింగ్ కేంద్రానికి తరలించారు. మొత్తం 123 కేంద్రాల నుంచి వచ్చిన బాక్సుల్లోని పత్రాలను వేరు చేసి 25 చొప్పున కట్టలు కట్టారు. లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు 20 టేబుళ్లను ఏర్పాటు చేసి 40 మంది లెక్కింపు సిబ్బందిని కేటాయించారు. ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. 2.3శాతం ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా నిర్ణయించారు.

**ఒకటవ రౌండ్లో..**

కే విజయ గౌరి: 5,804,
కోసూరు రాధాకృష్ణ: 30
గాదే శ్రీనివాసులు నాయుడు: 7,210
దుర్గారావు పోతల: 67
నూకల సూర్య ప్రకాష్ : 85
ఎస్ ఎస్ పద్మావతి: 15
పాకలపాటి రఘువర్మ: 6,845
పెదపెంకి శివప్రసాద రావు: 15
రాయల సత్యనారాయణ: 31
సుంకర శ్రీనివాసరావు: 33
చెల్లని ఓట్లు: 0

**రెండు,మూడవ రౌండ్లో**

కే విజయ గౌరి: 5,811
కోసూరు రాధాకృష్ణ: 31
గాదే శ్రీనివాసులు నాయుడు: 7,216
దుర్గారావు పోతల: 68
నూకల సూర్య ప్రకాష్ : 85
ఎస్ ఎస్ పద్మావతి: ఎలిమినేట్
పాకలపాటి రఘువర్మ: 6,851
పెదపెంకి శివప్రసాద రావు: ఎలిమినేట్
రాయల సత్యనారాయణ: 32
సుంకర శ్రీనివాసరావు: 33
చెల్లని ఓట్లు: 8

**4, 5వ రౌండ్లలో**

కే విజయ గౌరి: 5,828
కోసూరు రాధాకృష్ణ: ఎలిమినేట్-3
గాదే శ్రీనివాసులు నాయుడు: 7,230



దుర్గారావు పోతల: 68
నూకల సూర్య ప్రకాష్ : 85
ఎస్ ఎస్ పద్మావతి: ఎలిమినేట్-2
పాకలపాటి రఘువర్మ: 6,859
పెదపెంకి శివప్రసాద రావు: ఎలిమినేట్-1
రాయల సత్యనారాయణ: ఎలిమినేట్-4
సుంకర శ్రీనివాసరావు: 39
చెల్లని ఓట్లు: 26

**ఆరవ రౌండ్ లో**

కే విజయ గౌరి: 5,843
కోసూరు రాధాకృష్ణ: ఎలిమినేట్-3
గాదే శ్రీనివాసులు నాయుడు: 7,233
దుర్గారావు పోతల: 68
నూకల సూర్య ప్రకాష్ : 88
ఎస్ ఎస్ పద్మావతి: ఎలిమినేట్-2
పాకలపాటి రఘువర్మ: 6,870
పెదపెంకి శివప్రసాద రావు: ఎలిమినేట్-1
రాయల సత్యనారాయణ: ఎలిమినేట్-4
సుంకర శ్రీనివాసరావు: ఎలిమినేట్-5
చెల్లని ఓట్లు: 33

**ఏడవ రౌండ్లో**

కే విజయ గౌరి: 5,872
కోసూరు రాధాకృష్ణ: ఎలిమినేట్-3
గాదే శ్రీనివాసులు నాయుడు: 7,248
దుర్గారావు పోతల: ఎలిమినేట్ -6
నూకల సూర్య ప్రకాష్ : 89
ఎస్ ఎస్ పద్మావతి: ఎలిమినేట్-2
పాకలపాటి రఘువర్మ: 6,881
పెదపెంకి శివప్రసాద రావు: ఎలిమినేట్-1
రాయల సత్యనారాయణ: ఎలిమినేట్-4
సుంకర శ్రీనివాసరావు: ఎలిమినేట్-5
చెల్లని ఓట్లు: 45

**ఎనిమిదవ రౌండ్లో**

కే విజయ గౌరి: 5,900
కోసూరు రాధాకృష్ణ: ఎలిమినేట్-3
గాదే శ్రీనివాసులు నాయుడు: 7,272
దుర్గారావు పోతల: ఎలిమినేట్ -6
నూకల సూర్య ప్రకాష్ : 89
ఎస్ ఎస్ పద్మావతి: ఎలిమినేట్-2
పాకలపాటి రఘువర్మ: 6,905
పెదపెంకి శివప్రసాద రావు: ఎలిమినేట్-1
రాయల సత్యనారాయణ: ఎలిమినేట్-4
సుంకర శ్రీనివాసరావు: ఎలిమినేట్-5
చెల్లని ఓట్లు: 58

**తొమ్మిదో రౌండ్ లో**

కే విజయ గౌరి: ఎలిమినేట్-8
కోసూరు రాధాకృష్ణ: ఎలిమినేట్-3
గాదే శ్రీనివాసులు నాయుడు: 9,237
దుర్గారావు పోతల: ఎలిమినేట్ -6
నూకల సూర్య ప్రకాష్ : ఎలిమినేట్ 7
ఎస్ ఎస్ పద్మావతి: ఎలిమినేట్-2
పాకలపాటి రఘువర్మ: 8,527
పెదపెంకి శివప్రసాద రావు: ఎలిమినేట్-1
రాయల సత్యనారాయణ: ఎలిమినేట్-4
సుంకర శ్రీనివాసరావు: ఎలిమినేట్-5
చెల్లని ఓట్లు: 2,371

## మాధవదారలో కొరవడిన పోలీసుల నిరంతర తనిఖీలు

### నడిరోడ్డుపై మద్యం సేవిస్తూ మహిళల శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న మందుబాబులు

### -ఆదివారం వస్తే మాధవధార జంక్షన్ లోకి మహిళలు వెళ్లాలంటే భయం..భయం



మాధవధార, మార్చి 3, ప్రభాతవార్త

మాధవదారలో పోలీసుల తనిఖీలు కొరవడడం మందుబాబు లకు ప్రతి రోజు దసరా పండగేనని విశాఖ ఉత్తర నియోజక వర్గం టిడిపి మహిళా అధ్యక్షు రాలు పైడి పుణ్యావతి వ్యాఖ్యానించారు. మాధవధార ప్రధాన జంక్షన్ 48 బస్టాప్ వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన మద్యం దుకాణంతో పాదచారులు, వాహనదా రులు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్న ట్లు తెలిపారు. ఈ మధ్యన దుకాణానికి చుట్టుపక్కల కొత్తగా సుమారు ఐదు దుకా ణాలు వెలిసాయి. దీంతో మందుబాబులు అక్కడే మద్యం కొను క్కొని రోడ్లపై మద్యం సేవించి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. ఇటువంటి ప్రవర్తనతో ప్రశాంత విశాఖ వాతావరణం బీహార్ వాతావరణన్ని తలపిస్తుంది. అందులో ఆదివారం వస్తే మాధవ ధార జంక్షన్ లోకి మహిళలు వెళ్లాలంటే భయం.. భయంగా ఉంటుంది. విశాఖ నగరంలో ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక క్షేత్రంగా పేరొందినటువంటి మాధవధార ప్రాంతంలో ఇటువంటి వికృత చేష్టలపై పోలీసుల నిఘా లేకపోవడం ఎన్నో ప్రమాదాలకు దారితీస్తుంది. మద్యం మత్తులో ఇటీవల ఒక వాహనం లో పెట్రోల్ దొంగలించడం, మరొక వాహనాన్ని దొంగలించడం వంటి సంఘటనలతో స్థానికులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. రోడ్లపై పిల్లలు,మహిళలు సాయంత్రం ఆరు తర్వాత వెళ్లాలంటే అగ్ని పరీక్షలా ఉంటుంది. తక్షణమే విశాఖ సిపి ఈ ఘటనలపై స్పందించి ఎటు వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసుల నిఘా పెంచాలని, మాధవధార నివాసతులకు ఎటువంటి భంగం కలిగించకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మహిళలు,పిల్లలు, వృద్దులకు పోలీసులు భరోసా కల్పించాలని పత్రికా ముఖంగా కోరుతున్నట్లు విశాఖ ఉత్తమ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పైడి పుణ్యావతి తెలిపారు.

## మందుబాబులకు జరిమానా

ఆనందపురం, మార్చి 3, ప్రభాతవార్త

ఆనందపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి డ్రైవింగ్ చేసిన వారికి భీమిలి కోర్టు సోమవారం జరిమానా విధించింది. ఇటీవల ట్రాఫిక్ పోలీస్ లు నిర్వహించిన తనిఖీల్లో 35 మంది పట్టుబడగా వారిని భీమిలి కోర్టులో హాజరు పరిచారు. ఈ మేరకు 15 వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ డి.సౌజన్య ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారని ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపారు.

## ఆంధ్రా యూనివర్సిటీలో దిశ విద్యార్థి సంఘం యూనిట్ ఏర్పాటు




విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త

సోమవారం మార్చి 3న దిశ విద్యార్థి సంఘం సభ్యులు ఆంధ్రా యూనివర్సిటీ యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విద్యార్థి సంఘం యొక్క ఆవశ్యకత గురించి, ప్రత్యేకంగా ఒక స్వతంత్ర విప్లవ విద్యార్థి సంఘం యొక్క ఆవశ్యకత గురించి చర్చ జరిగింది. విద్యార్థుల తక్షణ సమస్యలపైనే కాక, ఆ సమస్యల మూలాలపై కూడా దిశ విద్యార్థి సంఘం పోరాడుతుందని, భగత్ సింగ్ తదితర విప్లవకారుల త్యాగాల వెలుగులో వారు కాంక్షించిన నూతన సమాజ నిర్మాణం కోసం పనిచేస్తుందని సభ్యులు వివరించారు. రాజకీయ పార్టీలకు అనుబంధ సంస్థలా కాక, అందరికీ ఉచిత, సమాన విద్య, భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ వంటి డిమాండ్లతో కూడిన ఒక కామన్ మినిమం ప్రోగ్రామ్ ఆధారంగా దిశ పనిచేస్తుందని వివరించారు. దిశ లక్ష్యాలతో, ఈ ప్రోగ్రాం ఆధారంగా పనిచేయడానికి సిద్ధపడ్డవారికి సభ్యత్వం ఇచ్చారు. అనంతరం యూనిట్ ఇన్చార్జిగా ఎన్నుకోబడిన అవినాష్, అమరవీరులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల స్మృతిలో చేయబోయే కార్యక్రమాలను ప్రతిపాదించారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాలతో పాటు సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ కూడా చేపట్టాలనీ సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో అవినాష్, అరుణ్, పవన్, సుజన్, పృథ్వీ, వనజ, లక్ష్మీనరసింహారావు, నట్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా రేవిడి గ్రామంలో సైకిల్ ర్యాలీ




పద్మనాభం, మార్చి 3, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా సోమవారం మండలంలో రేవిడి గ్రామంలో భీమిలి ఐ.సి.డి.ఎస్.శాఖ ఆధ్వర్యంలో మహిళలు, ఆర్.వి.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ప్రజలలో అవగాహన కొరకు సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు, బాలికలకు సమానత్వం, హకులు సాధికారిత అనే నినాదంతో ర్యాలీ చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వి.శంకరరావు, అంగనవాడీ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరం

ఆరిలోవ, మార్చి 3, ప్రభాతవార్త




పరీక్షలు రాసే విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని, పరీక్షకు సిద్ధమయ్యే ముందు విద్యార్థులు కంటి వైద్యులు సలహాలు, సూచనలు తీసుకొని కళ్ళద్దాల ప్రిస్క్రిప్షన్‌లో ఏవైనా మార్పులను తోసిపుచ్చడానికి తరువాత తలెత్తగల కంటి సమస్యను గుర్తించడంలో సహాయపడుతుందని ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ హిమబిందు అల్లూరి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు ముందు, పరీక్షలు సమయంలో విద్యార్థులకు రెండు వారాల పాటు భావోద్వేగా మద్దతును అందిస్తూ సహాయ పూరిత వాతావరణాన్ని సృష్టిద్దామని, కంటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ఆరోగ్యకరమైన అలవాట్లను అవలంబించడం విద్యార్థులు మరింత సులభంగా సామర్థ్యంతో విశ్వాసంతో తమ పరీక్షలను వ్రాయడానికి సహాయపడుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు కనీసం ఒక గంట శారీరక శ్రమలో పాల్గొనాలని సమగ్రమైన శ్రేయస్సు విశ్రాంతిని ప్రోత్సహించడానికి ఆరోగ్యకరమైన నిద్ర షెడ్యూలను పాటించాలని తెలిపారు. విద్యార్థులు తగినంత నీరు తాగాలని, ఆరోగ్య సంరక్షణకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, మండే వేసవి నెలలో శరీరంలో ద్రావకాలు లేకపోవడం వలన వ్యాకులతను మైగ్రేన్‌ను మరింత తీవ్రతరం చేస్తుందని తెలిపారు.

## మనస్థాపానికి గురై యువకుడి ఆత్మహత్య

ఆనందపురం, మార్చి 3, ప్రభాతవార్త



ఆనందపురం బీసీ కాలనీ చెందిన మనస్థాపన గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఎలా ఉన్నాయి ఆనందపురం బీసీ కాలనీకి చెందిన కంది గౌరీ శంకర్ 30 కు పద్మనాభం మండలం పాండ్రంకి గ్రామానికి చెందిన అరుణతో వివాహమైంది కాగా గౌరీ శంకర్ కొంతకాలంగా మానసికంగా ఇబ్బంది పడుతున్నాడు దీంతో తీవ్ర మనస్థాపన గురైన గౌరీ శంకర్ అదివారం ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం కేజీహెచ్ తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడు భార్య అరుణ ప్రస్తుతం 7వ నెల గర్భవతి. కేసుని ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాసులు నాయుడును గెలిపించి చారిత్రాత్మక నిర్ణయం-ఏపిటిఎఫ్

మాధవధార, మార్చి 3 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలలో గాదె శ్రీనివాసులు నాయుడును గెలిపించి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొన్న ఉపాధ్యాయ, అధ్యాపక వర్గానికి, ఏపిటిఎఫ్ కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేస్తున్నామని ఏపిటిఎఫ్ విశాఖ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.ఎస్.నాయుడు, జిల్లా అధ్యక్షులు ఎన్ ధనంజయరావ్, ప్రధాన కార్యదర్శి ఎంజె సివిఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయ నియోజకవర్గంలో పాలకవర్గాల జోక్యాన్ని ఉపాధ్యాయ వర్గం అంగీకరించదని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయులు నిరూపించారని అన్నారు. కొంత మంది ఎన్ని కుయుక్తులు పన్నినా, ఎన్ని ఒత్తిళ్ళకు గురిచేసినా మొక్కవోని దీక్షతో ఏపిటిఎఫ్ తో కలసి కృషి చేసిన సంఘాలకు, కార్యకర్తలకు కూడా ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు. సంఘాల నేపథ్యం కల్గిన వారందరం, గెలిచిన ఎమ్మెల్సీ తో కలిసి విద్యారంగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పని చేయడమే తరువాయి భాగం అని ఏపిటీఎఫ్ ఉద్ఘాటించింది. గౌరవాధ్యక్షులు ఏఎస్ నాయుడు
అధ్యక్షులు ఎన్ ధనుంజయరావు ప్రధాన కార్యదర్శి ఎం జె సేవియర్ తదితరులు పాల్గొన్నారు.

## మేకలకు, గ్రామ ప్రజలకు నిలయంగా మారిన పొట్నూరు అసంపూర్తి సచివాలయం




పద్మనాభం, మార్చి 3, ప్రభాతవార్త

మండలంలో పొట్నూ రు గ్రామంలో అసం పూర్తిగా నిలిచి పోయిన గ్రామ సచి వాలయం మేకలకు, గ్రామ ప్రజలకు నిల యంగా మారింది. గత ప్రభుత్వం లక్షలాది రూపాయలతో ఐదు సంవత్సరాల క్రితం అధికారులు ఈ గ్రామ సచివాలయం నిర్మా ణంను తలపెట్టారు. గత రెండు సంవత్సరాల క్రితం నుండి ఈ సచివాలయంను అసంపూర్తిగా వదిలేసారు. దీంతో ఈ సచివాలయం మేకలకు, గ్రామ ప్రజలకు నిలయంగా మారింది. ఈ సచివాలయం తరువాత నిర్మాణం తలపెట్టిన చాలా సచివాలయాలు వినియోగంలోకి వచ్చాయని,తమ గ్రామ సచివాలయంను పూర్తి చేయ డంలో అధికారులు, పాలకులు, కాంట్రాక్టర్ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఈ సచివాలయం భవనంను పాలకులు మర్చిపోయారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి పొట్నూరు గ్రామ సచివాలయంను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## తెదేపా ప్రమాద బీమా సభ్యత్వం కార్డులు పంపిణీ

ఆరిలోవ, మార్చి 3, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా సభ్యత్వం కార్డులను తూర్పు నియోజక వర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు తొమ్మిదో వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ బూత్ ప్రెసిడెంట్‌లకు ప్రమాద బీమా సభ్యత్వం కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ కేవలం వంద రూపాయలు రుసుము తీసుకొని ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమాను తెలుగుదేశం పార్టీ అందిస్తుందని తెలిపారు. తూర్పు ఐటీ ఐటీడిపి అధ్యక్షులు బాదర బాలరాజు, 49వ బూత్ ఇంచార్జ్ ఒమ్మి రాజు, మారుపిల్లి చిన్నారావు, నల్ల ఈశ్వరరావు గుడివాడ భారతి పాల్గొన్నారు.

## మాపాఠశాలను విలీనం చేయొద్దంటూ అర్జీ

రాజవొమ్మంగి, మార్చి 3, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామంలో ఉన్న యం.పిపి పాఠశాలలో 3, 4, 5 తరగతుల్లో చదువుతున్న విద్యార్థులను మోడ్రన్ పాఠశాలలో కలపవద్దని సోమవారం ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు సర్పంచ్ కుంజం జగన్నాదం ఆధ్వరంలో పీసా ఉపాధ్యక్షులు, గ్రామస్తులు వినతి పత్రాన్ని ఇచ్చారు. మా పిల్లలు వ్యక్తిగత పనుల్లో భాగంగా బట్టలు ఉతుకు కోవడం, స్నానం చేసుకోలేరని పిర్యాదులో పేర్కొన్నారు. మాగ్రామానికి వాహన సౌకర్యం లేదని, విలీనం చేయుటకు అంగీకారం లేదని స్పష్టంగా పేర్కొన్నారు. పిర్యాదుని ఉన్నతస్థాయి అధికారులకు పంపుతామని ఎంపిడిఓ యాదగిరేశ్వర రావు అర్జీదారులకు తెలిపారు.



## వివాదం తొలగింది - రహదారి నిర్మాణం మిగిలింది

### మెట్టవీధి రహదారిని ప్రారంభించండి : జనసేన నాయకులు ఊలం ఈశ్వర్

గూడెంకొత్తవీధి, మార్చి 3, ప్రభాతవార్త



మండలంలో సంకాడ పంచాయితీ వసువాడ గ్రామం నుంచి మెట్టవీధి మీదుగా బచ్చుల గొంది గ్రామానికి చేరుకునే రహదారి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని జనసేన నాయకులు ఊలం ఈశ్వరరావు కోరారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో బచ్చులగొంది గ్రామం వరకు సిమెంటు రోడ్డు నిర్మాణానికి 16 లక్షల రూపాయలు మంజూరయ్యాయని రహదారి పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ భూ వివాదం కారణంగా రహదారి నిర్మాణం తాత్కాలికంగా ఆపివేయడంతో గ్రామానికి రహదారి నిర్మా ణం నిలిపివేశారు. భూ వివాదం సద్దుమనిగి రహదారి నిర్మాణానికి అడ్డంకులు తొలగ డంతో రహదారి సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ స్పందించలేదన్నారు. ఇప్పటికైనా అధికారు లు స్పందించి సద్దుమనిగిన భూ వివాద సమస్యను పరిగణంలోకి తీసుకొని ఆయా ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్షణమే రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.

## 7న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

### కొయ్యూరు ఎంపీడీవో ఎస్‌కేవి ప్రసాద్




కొయ్యూరు, మార్చి3, ప్రభాతవార్త

ఈనెల 7న మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించ నున్నట్టు ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు బడుగు రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి మండలంలోని జడ్పిటిసి, వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీలు, సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు విధిగా పాల్గొనాలని, మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల పరిధిలోని పూర్తి సమాచారంతో హాజరు అవ్వాలని ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ కోరారు.

## కూటమి నాయకులకు మాత్రమే సీఎం అని ప్రకటించుకున్న చంద్రబాబునాయుడు

### మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,మార్చి 3,ప్రభాతవార్త



ముఖ్యమంత్రి హోదాలో ఉండి మాట్లాడవల్సిన మాటలా? అని ప్రశ్నిస్తున్న పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో విమర్శించారు. మొన్న చిత్తూరు జిల్లాలో జరిగిన ఒక పబ్లిక్ మీటింగ్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ కి చెందినటువంటి నాయకులకు గాని కార్యకర్తలకు గాని ఓటు వేసిన ప్రజలకు గాని ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఏ కార్యక్రమాలు చేసినా సహించేదిలేదు అని జారీ చేయడం నిజంగా చాలా దుర్మార్గం రాజ్యాంగబద్ధంగా ఉందన్నారు. ప్రజలు చేత ఎన్నుకోబడినటువంటి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉంటూ ఆయన మాట్లాడే తీరు నిజంగా అప్రజాస్వామికం. 2024 లో జరిగినటువంటి ఎన్నికల్లో 40% శాతం ఓటుషేర్ రావడం అంటే సుమారు ఒక కోటి 40 లక్షలు మంది వైస్సార్సీపీకి ఓటు వేశారనీ ఆమె గుర్తు చేశారు. అంటే మీరు సి ఏం మాట్లాడిన తీరు ప్రకారం వైస్సార్సీపీకి ఓటు వేసిన కోటి 40లక్షలు మందికి మీరు ముఖ్యమంత్రి కాదా?.. వారి రాష్ట్రనికి కడుతున్న టాక్స్ లు కట్టనవసరం లేదా? వైస్సార్సీపీ నాయకులకు గాని కార్యకర్తలకు గాని ఓటు వేసిన ప్రజలకు గాని సంక్షేమ పథకాలు ఇవ్వము అని చెప్పడం దాని అర్థం ఏంటి అని భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రి గా ఉన్న వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు నిష్పక్షపాతంగా కులం, మతం,పార్టీలు చుడకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలన్ని అందేలా అధికారులను ఆదేశించడం జరిగిందనీ ఇవన్నీ ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని భాగ్యలక్ష్మి అన్నారు.

## పించన్ల పంపిణీలో జిల్లా ప్రథమ స్థానం - అభినందించిన కలెక్టర్



పాడేరు, మార్చి 3, ప్రభాతవార్త

పించన్ల పంపిణీలో జిల్లా మళ్ళీ ప్రథమ స్థానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో 1,22,907 మంది లబ్దిదారుల కు పించన్లు విడుదల కాగా 1,21,453 మందికి పంపిణీ చేసి 98.82 శాతం పంపిణీ తో అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. గత ఆరు నెలలుగా వరుసగా మొదటి స్థానం సాధిస్తూ వస్తున్నా జిల్లా ఈ సారి ఏడవ సారి కూడా మొదటి స్థానం సాధించడం పట్ల లబ్దిదారులు, పించన్ పంపిణీ దారులు ఆనందం వ్యక్త పరుస్తున్నారు. మొదటి రోజైన మార్చ్ ఒకటవ తేదీనాడే రాత్రి 08.30 గంటల సమయానికి జిల్లా వ్యాప్తంగా 95.33 శాతం మంది లబ్దిదారులకు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బంది ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా పించన్ల పంపిణీని నిరంతరం పర్యవేక్షించిన డిఆర్డిఏ పిడి వి. మురళిని కలెక్టర్ అభినందించారు. క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఎంపిడిఓలను, క్షేత్ర స్థాయిలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి సకాలంలో లబ్దిదారులకు పించన్లు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని ప్రతి నెలా కొనసాగించి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలని సంబంధిత సిబ్బందిని, అధికారులను కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. కాగా జిల్లాలో దేవీపట్నం మండలం 99.34 శాత0 పంపిణీ చేసి మొదటి స్థానం సాధించగా, జి.కె వీధి మండలం 99.23 శాతం పంపిణీ తో రెండవ స్థానం, ముంచింగి పుట్టు మండలం 99.20 శాతంతో మూడవ స్థానంలో నిలిచాయి. ఏటపాక మండలంలో 98.06 శాతం పించన్లు పంపిణీ చేసి ఆఖరి 22వ స్థానంలో నిలిచింది. దేవీపట్నం మండలంలో 4267 మంది లబ్దిదారులకు పించన్లు విడుదల కాగా 4239 మంది లబ్దిదారులకు పంపిణీ జరిగింది. అదేవిధంగా జికె వీధి మండలంలో 7509 మంది లబ్దిదారులకు పించన్ విడుదల కాగా 7451 మందికి పంపిణీ జరిగింది. ముంచింగి పుట్టు మండలంలో 6139 మంది లబ్దిదారులకు పించన్ విడుదల కాగా 6090 మందికి పంపిణీ జరిగింది.

## ఘన సన్మానం




డుంబ్రిగుడ రూరల్, మార్చి 3, ప్రభాతవార్త

శ్రీ ఆర్యని సకల కళావేదిక ఆదివారం జాతీయస్థాయి విశ్వశాంతి పురస్కార మహోత్సవం ఆదివారం ఆర్యాన్ని సకల కళావేదిక హైదరాబాద్ రవీంద్ర భారతి జాతీయస్థాయిలో విశ్వశాంతి వార్డు ఎంపికైన ఆదివాసి ఆణిముత్యం కంబిడి కృష్ణకుమారి సామాజిక సేవ రంగంలో జాతీయస్థాయి అవార్డు గ్రహీతకు ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోటి గిరిజన పేదలకు వారి సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని ఆమె సోమవారం కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాత ఫౌండర్ శ్రీధర్, తెలుగు సినిమా దర్శకులు సముద్ర, ఠాగూర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోటారు వాహన చట్టాలపై అవగాహన

### డుంబ్రిగూడ ఎస్ఐ పాపినాయుడు

డుంబ్రిగుడ రూరల్, మార్చి 3, ప్రభాతవార్త

నూతన మోటార్ వాహన చట్టాల పై మండల కేంద్రంలోని చాప రాయి సమీపంలో ఆటో డ్రైవర్లకు, యువత కు ఎస్ ఐ పాపి నాయుడు సోమవారం అవగాహన కల్పించారు. మోటార్ వాహన చట్టాలకు అనుగుణంగా అందరూ వ్యవ హరించాలని, నిబం ధనలకు వ్యతి రేకంగా వ్యవహరిస్తే జరిమానులు చెల్లించవలసి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం నూతన మోటరోహణ చట్టల వివరాలు చెల్లించవలసిన జరిమానాలకు సంబంధి ంచిన కరపత్రాలను సదస్సుకు హాజరైన వారికి ఎస్ఐ అందజేశారు.



## పాలవ్యాన్ ఢీ కొని లైన్‌మేన్ మృతి

చీపురుపల్లి, మార్చి 3 ప్రభాతవార్త :



పట్టణ శివారులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమీపంలో ఆదివారం రాత్రి పాలవ్యాన్ ఢీ కొని కరణం సత్యం (49) అనే విద్యుత్ ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక పోలీసుల కథనం మేరకు చీపురుపల్లిలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ కనక మహలక్ష్మి ఉత్సవాల్లో భాగంగా విద్యుత్‌శాఖకు సంబందించి విధులను నిర్వహిస్తున్న కరణం సత్యం విధి నిర్వహణలో అశువులుబాశారు. చీపురుపల్లి నుంచి గరివిడివైపు వెలుతుండగా స్థానిక టీడీపీ కార్యాలయం సమీపంలో పాల వ్యాన్ ఢీ కొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు స్వగ్రామం చీపురుపల్లి మండలం పిరిపి గ్రామం అయినప్పటికీ వృత్తిరీత్యా ఆర్ఇసిఎస్ నుంచి లైన్‌మేన్‌గా కరణం పట్టిక వలస గ్రామాల పరిధిలో విధులు నిర్వహిస్తున్నారు జాతరలో భాగంగా మొదటి రోజున విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాద ం చోటుచేసుకోవడం దురదృష్టకరమని చూసిన వారంటున్నారు. మృతునికి భార్య కుమారుడు ఉండగా మృతదేహాన్ని చీపురుపల్లి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు చీపురుపల్లి ఎస్.ఐ ఎల్.దామోదరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జనసేన పోస్టల్ ఆవిష్కరణ : వబ్బిన

శృంగవరపుకోట, మార్చి 3 ప్రభాతవార్త :




ఈ నెల 14వ తేదీన జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విశాఖలోని జనసేనపార్టీ కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ పోస్టల్ ఆవిష్కరణ కార్య క్రమంలో ఎస్‌కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్య నారాయణ పాల్గొన్నారు. ఈ నెల 14న పిఠాపురంలో6 పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం పెద్దఎత్తున జరగనున్నందున అదేవిధంగా నిర్వహిస్తున్న సభకు బారీ ఎత్తున జనసైనికులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల జనసేన పార్టీ సమన్వయ కార్యకర్తల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చింతచెట్టు నుంచి పాలు కారడంతో

## జనాలు తండోపతండాలు తిలకించేందుకు ఎగబాకారు

గరుగుబిల్లి, మార్చి 3 ప్రభాతవార్త :



మండల పరిధిలోని శివ్వాం గ్రామంలో సోమవారం చింతచెట్టు నుంచి పాలు కారుతుండటంతో ఈ వింతను చూసేందుకు గ్రామం నుంచి తండోపతండాలుగా తరలి వెళ్ళారు. చింతచెట్టు నుంచి పాలు కారడంతో చూసేందుకు తరలి శెల్ళిన మహిళలు చింత చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం సమీపంలోని పల్ల సింహచం నాయుడకు చంఎదిన తోటను కలప వ్యాపారులకు ఇటీవల విక్రయించారు. అయితే సదరు వ్యాపారి సోమవారం తోటలో ఉన్న పలు రకాల చెట్లను కొసేందుకు సిద్దమయ్యారు. ఈ నేపథ్యంలో చింతచెట్టును కొట్టించేందుకు సిద్దమవుతున్న తరుణంలో చెట్టు నుంచి పాలు కారడంతో కొట్టడం ఆపేశారు. చెట్టు నుంచి పాలు కారుతున్న విషయం కొద్ది సమయానికే గ్రామంలోని చాలా మందికి తెలియడంతో ఈ వింతను చూసేందుకు జనాలు ఎగబకారు. అదేవిధంగా చింటచెట్టు నుంచి పాలు కారుతుండటంతో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరికొద్దిరోజుల్లో గ్రామంలో శ్రీరేగాలమ్మ తల్లి గ్రామదేవత పండుగను నిర్వహించేందుకు గ్రామస్తులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో చింతచెట్టు నుంచి పలు కారుతుండటంతో గ్రామ దేవత మహిమ అని గ్రామానికి చెందిన పలువురు అంటున్నారు.

## డ్రోన్ రూపొందించిన అవంతీస్ విద్యార్థులు

గరివిడి, మార్చి 3 ప్రభాతవార్త



స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విశాఖ పట న్నం ఎం.కె టెక్నాలజీస్ సంస్థ సౌజ న్యంతో అవంతీస్ కళాశాలలో రెండు రోజులు పాటు జరిగిన వర్క్‌షాప్‌లో డ్రోన్ రూపొందించిన తమ ప్రతిభ చాటుకున్నారు. స్థానిక అవంతీస్ కళాశాలలో విశాఖపట్నం ఎం.కె.టెక్నాలజీస్ సంస్థ డ్రోన్ రూపకల్పనపై వర్క్‌షాప్ నిర్వహించింది. వర్క్‌షాప్‌లో కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులు పాల్గొని డ్రోన్ తయారీపై అనేక అంవాలు తర్ఫీరు పొందారు. తమ పొందిన శిక్షణలో టెక్నాలజీని అందిపుచ్చుకున్న విద్యార్థులు తమ ప్రతిభతో డ్రోన్‌ని రూపొందించి శభాష్ అనిపించుకున్నారు. విద్యార్థులు ఆధునాత ఆలోచనలుతో డ్రోన్‌ని రూపొందించి తమసత్తా చాటడంపై పలువురు అభినందించారు. ఈ ఎసదర్భంగా ఎం.కె.టెక్నాలజీస్ సంస్థ ప్రతినిధి జి.నాగమణి కంత మాట్లాడుతూ డ్రోన్ అనేక భాగాల కలయికతో పనిచేసే ఆధునాతన టెక్నాలజీ అన్నారు. ప్రతి బాగం తనదైన శైలిలో డ్రోన్ పనితీరుని ప్రబావితం చేస్తాయన్నారు. డ్రోన్‌కి వాడే విడిబాగాలు, పరికరాలు ఉచిత అంశాలను ఆయన వివరించారు. డ్రోన్లు పనిఈరు, డ్రోన్‌ల అవసరాలు ప్రాధాన్యత తదతర అంశాలపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ వివరించారు. విద్యార్థులు సామరా ్థ్యన్ని ఆయన అభినందించారు. ఈ కార్యమంలో కళాశల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, ఈఈ విభాగాధిపతి పి.మాధవి, ఈసిఈ విబాగాధిపతి ఎస్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సెమినార్ పోటీల్లో ప్రతిభ చూపిన నందిని

సాలూరు, మార్చి 3 ప్రభాతవార్త :




సాలూరు పట్టణంలో మున్సిపల్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కొల్లి నందిని జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ చూపించి మండల స్థాయిలో డ్రాయింగ్, క్విజ్ సెమినార్ పోటీలలో ఎంపికైన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు పంపించారు. ఉల్లిభద్ర జడ్పీ హైస్కూల్లో ఎంపవరింగ్ ఇండియన్ యూత్ పర్ గ్లోబల్ లీడర్ షిప్ ఇన్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ ఆన్ వికసవిత బార్ అనే అంశంపై సోమవారం జరిగిన పోటీలలో నందిని తనదైన శైలిలో సెమినార్లో ప్రతిభ చూపింది. దీంతో జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ తిరుపతినాయుడు, సర్వశిక్షాభియాన్ ఏపిసి తేజేశ్వరరావు, జిల్లా ఉప విద్యాశాఖాధికారి రాజకుమార్ చేతుల మీదుగా జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని నందినికి అందజేశారు.

## వ్యవసాయ క్షేత్ర సందర్శన : డిహెచబ

మక్కువ, మార్చి 3 ప్రభాతవార్త :

మండంలోని మార్కొండపుట్టి పంచాయతీ బట్టివలస గ్రామంలో పార్వతీపురం మన్యం జిల్లా ఉద్యానశాఖాధికారి బి.శ్యామల వేమూరి కోటేశ్వరరావు స్నాక్‌హౌస్‌ను పొండేషన్‌లను సందర్శించారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వొక్క తోటలను దానిలో ఉన్న అతర పంటలను పరిశీలించారు. జిల్లా ఉద్యానశాఖ అధికారులతో పాటు స్థానిక హెచ ఒ ప్రత్యూష బాను, సాలూరు హెచ్‌ఒబి ఝాన్సీ, స్థానిక వి.హెచ్.ఎ సత్యవతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సీత పాల్గొన్నారు.

## వ్యాక్సిన్‌తో పశువుల్లో వ్యాధులను నివారిస్తుంది

గుర్ల, మార్చి 3 ప్రభాతవార్త :



పశువుల్లో వ్యాదులు రాకుండా కాపాడవచ్చునని పశువైద్యాధికారి శ్రీ లక్ష్మి తెలిపారు. సోమవారం కెల్ల గ్రామంలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసే పశువులకు వ్యాక్సిన్ వేసే కార్యక్రమంలో పాల్గొన్న ఈఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ కాలిగుంటు వ్యాధి సోకిన పశువులు చనిపోవు కాని జీవితాంతం నడవలేని పరిస్థితి ఉందని ఇంకా నోటి బాగానికి సోకితే మేత వేయలేమని దీనివల్ల వ్యాధి తీవ్రత పెరిగి పాలు దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు. దీనివల్ల పాలు దిగుబడి తగ్గి పాడి రైతులకి నష్టం వాటిల్లుతుందని చెప్పారు. పరోక్షంగా పాడి పరిశ్రమ వృద్ధికి నష్టం వస్తుందని కాబట్టి ప్రతి పశువుకు ఆవు అయినా గేదె అయినా వ్యాక్సిన్ వేయించే బాద్యత రైతు తీసుకోవాలన్నారు. బ్రూసెలెనస్ అనే వ్యాధి ముఖ్యంగా లేగ దూడలకి సోకి వ్యాధి ఈ వ్యాధి పశువుల నుంచి మనుషులకు కూడా సంక్రమిస్తుందని సకాలంలో వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. అనంతరం పశువులకు ట్యాగ్‌లు కూడా వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు తమవంతు బాద్యతగా తమ వద్ద ఉనన పశువులకు వ్యాక్సిన్ వేయించుకుని మాకు సహకరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు.

### ఎన్‌టిఆర్ హెల్త్ వర్శిటీ అంతర్ కళాశాలల క్రీడల పోటీల్లో

## మిమ్స్ వైద్య విద్యార్థులకు ఓవరాల్ చాంపియన్ షిప్

నెల్లిమర్ల, మార్చి 3 ప్రభాతవార్త :



ప్రత్తిపాడులోని ఎఎస్ఆర్ హోమియో కళాశాల మైదానంలో డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల విద్యారు ్దలకు గత మూడు రోజుల పాటు జరిగిన అంతర కళాశాలల క్రీడా పోటీల్లో మిమ్ ్స హోమియోపతి కళాశాల విద్యార్థులు సత్తా చాటి ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారు. క్రికెట్, టేబుల్ టెన్నిస్ , షాట్ పుట్, డిస్కస్ త్రోల్లో మిమ్స్ కళాశాలల పురుషుల జట్లు బంగారు పతకాలు సాధించారు. అలాగే వాలీబాల్, త్రోబాల్, బాడ్మింటన్, 100 మీటర్ల, 200 మీటర్లు, 400 మీటర్ల రిలే పరుగు పందెం,మహిళా జట్లు బంగారు పతకాలు సాధించారు. క్రికెట్‌లో రుక్మంధర్ సాయి,కార్తీక్, హర్ష, అజిత్,తేజ, టెబుల్ టెన్నిస్‌లో సజయ్, అనురాగ్,షాట్ పుట్, డిస్కస్ త్రోల్లో అకిల్ రెడ్డి,మహిళా విభాగంలో త్రోబాల్‌లో పి.కన్యక, షేక్ షహనాజ్, వాలీబాల్‌లో జి.కళ్యాణి, బి.ప్రీతి, బాడ్మింటన్‌లో ఎం.సాయి ప్రియ, 400 రిలే పరుగు పందెంలో కె.జయసాయిశ్రీ,డి.దీప్తి,సిహెచ్,తేజ100 మీటర్ల పరుగు పందెంలో ఎస్‌కె.మొహిసిన,200 మీటర్ల పరుగుత పందెంలో ఎం.సాయి ప్రియ, షాట్ పుట్‌లో ఎ.మహిత శ్రీ బంగారు పతకాలు సాధించినట్లు ఆ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కళా వెంకటరావు తెలిపారు. ఈ మేరకు కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణరాజు, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రవీణ్ వర్మ, డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్,మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘురామ్,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాలరావు,సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు,హోమియోపతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్,ఎఓ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీటి సమస్యను పరిష్కరించాలి..

### అసెంబ్లీలో నెల్లిమర్ల ఎంఎల్ఎ నాగమాధవి

విజయనగరం, మార్చి 3 ప్రభాతవార్త ప్రతినిధి



నెల్లిమర్ల నియోజక వర్గం పరిధిలో సాగు నీటి సమస్యను పరిష్కరించాలని ఎంఎల్ఎ లోకం నాగమాధవి కోరారు. అసె ంబ్లీ సమావేశంలో ఆమె మాట్లాడారు. సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజి నుంచి టేలండ ప్రాంతానికి 2020 నుంచి సాగు నీటి సరఫరా నిలిచిపోవడం వల్ల 13,256 ఎకరాల వ్యవసాయ భూమి తీవ్రంగా ప్రభావితమవుతుందని సభ దృష్టికి తీసుకువచ్చారు. తమ నెల్లిమర్ల నియోజక వర్గంలో వర్షపాతం తక్కువగా ఉండడం వల్ల సాగు నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎంఎల్ఎ నాగమాధవి పేర్కొన్నారు. ముఖ్యంగా చీపురుపల్లి నియోజక వర్గంలోని గరివిడి మండలం దేవాడ గ్రామం వద్ద ఉన్న కాలువకు తీవ్ర సమస్య ఉందని అన్నారు. ప్రస్తుతం 96.52 కిలో మీటర్ల దూరంలో 300 క్యూసెక్కుల నీరు విడుదల కావాల్సి ఉన్నప్పటికి కేవలం 50 క్యూసెక్కులే అందుతున్నాయని ఆమె వివరించారు.దీని ప్రభావంతో టేలండ్ ప్రాంతంలోని 81 గ్రామాల్లో 28 వేల ఎకరాల భూమికి నీటి కొరత ఏర్పడిందని ఆమె అసెంబ్లీలో వెల్లడించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆమె కోరారు.నీటి పారుదలశాఖ మంత్రి స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆమె కోరారు. రైతులకు సాగునీరు అందించేందుకు కాలువ మరమ్మత్తులు, మైనింగ్ నియంత్రణ,సరిపడా నీటి విడుదల వంటి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, త్వరలోనే సమస్య పరిష్కరించబడుతుందని నమ్మకంతో ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

## జిల్లాస్థాయిలో సెమినార్‌లో ప్రధమ స్థానంలో శ్రీనిధి

కురుపాం, మార్చి 3 ప్రభాతవార్త :



నేషనల్ సైన్స్‌డే సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో న్వీహించిన సెమినార్‌లో ఏపి మోడల్ స్కూల్ తొమ్మిది తరగతి విద్యార్థి నల్లి శ్రీనిధి మొదటి స్థానం సాధించింది. సోమవారం మన్యం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిలా ్లస్థాయి సెమినార్ ఎంపవరింగ్ ఇండియన యూత్ పర్ గ్లోబల్ లీడర్‌షిప్ ఆన్ సైన్స్ అండ్ టెక్నాలజీ వికసిత భారతి అనే అంశంపై ఉల్లిభద్ర జడ్పీ ఉన్నత పాఠశాలలో టిబిట్ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతినాయుడు బహుమతి ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## పొట్టేళ్ళ పందంపై పోలీసులు దాడి పలువురు అరెస్టు

లక్కవరపుకోట, మార్చి 3 ప్రభాతవార్త :



మండలంలోని ఖాసాపేట గ్రామ శివారులో సోమవారం పొట్టేల్ల పందెం జరుగుతుందన్న ముందస్తు సమాచారం మేరకు ఎల .కోట ఎస్.ఐ నవీన్ పడాల్ సిబ్బంది దాడి చేసి ఐదుగురు పందెరాయుళ్లను అరెస్టు చేసి రెండు పొట్టేళ్లను రెండు వేల నగదును స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ తీర్థాలు పండుగల సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలు జూదం, పందాలు నిర్వహించే వారిపై పోలీసులు నిఘా ఉంటుందని పట్టు బడితే కేసులు తప్పవనారు. ఈ దాడిలో సిబ్బంది పాల్గొన్నారు.

పొటో :

## ప్రపంచ వినికిడి దినోత్సవం

పార్వతీపురం, మార్చి 3 ప్రభాతవార్త :



పరిమితికి మించిన శబ్దాలు వినడం ద్వారా వినికిడి సమస్యలు తలెత్తె అవకాశం ఉందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.బాస్కరరావు అన్నారు. ప్రపంచ వినికడి దినోత్సవం సందరబంగా డిఇఐసిలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతిక జీవన శైలిలో ప్రతీ ఒక్కరూ వినికిడి సామర్యానికి అవరోదం లేకుండా జాగ్రత్త పడాలని చదువులను సురక్షితంగా ఉంచుకోవడం అవసరమని పేర్కొన్నారు. ఒక స్థాయికి మించిన శబ్దాలు తరచుగా వినడం వల్ల మన చెవిలో వినికిడి వ్యవస్తే దెబ్బతిసి క్రమేణా వినగలిగే సామర్థ్యం తగిపోయే ప్రమాదం ఉందన్నారు. అరవై డెసిబిల్‌సకు మించిన శబద్దం చెవులకు హాని కలిగిస్తుందని ముఖ్యంగా చినన పిల్లల వినికిడి వ్యవస్థ మరింత సున్నితంగా ఉంటుందని వారి పట్ల అత్యంత శ్రద్ద అవసరమని, సెల్‌ఫోన్స్, ఇయర్ ఫోన్స్ పిల్లలకు ఎక్కువ అలవాటు చేయకూడదని సూచించారు. చెవిలో మోగుతున్నట్లు అనిపించడ వక్రీకరించిన మూగబోయిన శబద్దంలా గ్రహించడం శబ్ద కాలుష్య ప్రదేశాల్లో సంభాషణ అర్థం చేసుకోవడం కష్టతరంగా ఉండటం వినగలిగినందుకు సౌండ్ ఎక్కువగా అవసరం రావడం మొదలుగు లక్షణాలు వినికిడి సామర్థ్యం తగ్గుతుందనడానికి ముదుస్తు సూచికలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కె ప్రోగ్రాం అధికారి డాక్టర పి.ఎల్ రఘుకుమార్, జిల్లా ప్రోగ్రాం డాక్టర్ టి.జగన్‌మోహనరావు, వైద్యాధికారి డాక్టర్ లలిత, ఫిజియోథెరిపిస్టు లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేయాలి

గరుగుబిల్లి, మార్చి 3 ప్రభాతవార్త :



తోటపల్లి జట్టు ట్రస్టు నూతన కార్యాలయంలో పార్వతీపురం, బలిజిపేట, సీతానగరం, సాలూరు, పాచిపెంట, మక్కువ, వీరఘట్టం, పాలకొండ మండలాలకు చెందిన 120 మంది ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయశాఖ డిఆర్‌డిఎ, ఎన్ఆర్ఇజిఎస్ చేరి క్చర్, హార్టికల్చర్ తదితర అనిన డిపార్ట్‌మెంటల్‌ల సమన్వయంతో కలిసి ఖరీఫ్ ప్రణాలిక తయారు చేసుకోవాలని ప్రతి రైతు పూర్తిస్థాయి వివరాలు ఎంత విస్తీర్ణం ఎన్ని రకాల పంటలు పండిస్తున్నారు. తదితర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని రైతులు 365 రోజులు భూమిని కపిప ఉంచే విధంగా పంటలు వేసకుని రైతులు లాభదాయకంగా, నిరంతరం పంటలు నిరంతర వైవిద్యం, నిరంతర ఆదాయం పొందే విధంగా కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వ కూడా ప్రకృతి వ్యవసాయాని అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, నవధాన్యాలు వేసి దిగుబడులు సాధించి రైతులు అనుభవాలను శిక్షణలో వివరించడం జరిగింది. శిక్షణలో నేర్చుకున్న వివరాలు తమ గ్రామాలలో తక్షణమే ఆదరించాని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎలు జి.అన్నపూర్ణ, వై.తిరుపతి, ఆర్.శ్రీనువాస్, సి.హెచ్ శారద, మసలమ్మ, దేవీప్రసాద్, బాలు, శ్రీరామ్ అంటోజీ, స్వామినాయుడు తదతరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

## ప్రతీ షాపు యజమానులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

రామభద్రపురం, మార్చి 3 ప్రభాతవార్త



దొంగతనం నిరోదించడానికి ప్రతీ షాపు యజమానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్.ఐ వెలమల ప్రసాద్ సూచించారు. మండల పరిధిలోని ఆరికతోట గ్రామంలో సోమవారం సాయంత్రం షాపు యజమానుల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో షాపు యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సిసి కెమారాలు ఉండటం వల్ల దొంగతనం జరిగినప్పటికీ గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. కానిస్టేబుళ్ళ రవికుమార్, సరేంద్ర పాల్గొన్నారు.

## గజపతినగరంలో సమగ్ర శిక్షణ ఎపిసి బిజీబిజీ

గజపతినగరం, మార్చి 3 ప్రభాతవార్త :



జిల్లా సమగ్ర శిక్షణ అడిషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ (ఎపిసి) డాక్టర్ రామారావు సోమవారం గజపతి నగరంలో బిజీబిజీగా గడిపారు. ముందుగా ఆయన మరులప్లి కేజీబీవీ పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న బోధన కార్యక్రమాల తీరును పరిశీలించి తరగతిలో గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పాఠశాల రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేజీబీవీ పాఠశాల నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. జిల్లా పరషత్ ఉన్నత పాఠశాల మరుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల సందర్శించి అక్కడ పిఎంశ్రీ పథకం కింద నిర్మాణంలో ఉనన కెమిస్ట్రీ ల్యాను పరిశీలించారు. ఈ కార్యమంలో ఎంఈఓ ఎస్ విమలమ్మ, బి.సాయి చక్రధర్, ప్రదానపధ్యాయులు సి.హెచ్.రమేష్‌కుమార్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పోలమాంబను దర్శించిన మాజీ ఎమ్మెల్యే

మక్కువ, మార్చి 3 ప్రభాతవార్త :



శంబర పోలమాంబ అమ్మవారిని పాలకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి సోమవారం దర్శించుకున్నారు. ఆమెతోపాటు ఎఎంసి చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, వైఎస్సార్ సిపి నాయకులు భుజంగరావు, మక్కువ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు మావుడి రంగునాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు.


ఇండియన్ బ్యాంక్ | ఎల్‌టిబి రోడ్డు బ్రాంచ్, విజయనగరం

లోయర్ ట్యాంక్ బండ్ రోడ్డు, పిఎస్ఎన్ ఎస్టేట్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002. ఫోన్ : 08922 275388

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : ఋణగ్రహీత /తనఖాదారు(లు): బెవారా మహేష్ నాయుడు, డి.నెం.18-ఎస్1, నారాయణ సదన్ (సాయి ఎన్‌క్లేవ్), దుప్పాడ గ్రామం, విజయనగరం.

డియర్ సర్ / మేడమ్

విషయం : బెవారా మహేష్ నాయుడు, లోన్ ఖాతా నెం.50457384303, ఇండియన్ బ్యాంక్, ఎల్‌టిబి రోడ్డు, విజయనగరం బ్రాంచ్- గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లక్షలలో) | తేది:05-02-2025 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | Retail TL- ASHIANA HSG FL | 50457384303 | రూ.13,00,000/- | రూ.12,16,895/- |

మీలో చెల్లించవలసిన బకాయి తేది:05-02-2025 నాటికి రూ.12,16,895/- (అక్షరాల పన్నెండు లక్షల పదహారు వేల ఎనిమిది వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) సదరు సొమ్ము పై తేది:06-02-2025 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకాదు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా తేది:05-02-2025 నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:05-02-2025 నాటికి రూ.12,16,895/- (అక్షరాల పన్నెండు లక్షల పదహారు వేల ఎనిమిది వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు పంపినప్పటికీ బట్వాడా కాక తేది.28.02.2025న మాకు తిరిగి వచ్చినది. తేది:06.02.2025 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో తేది.05.02.2025 నాటికి చెల్లించవలసిన రూ.12,16,895/- (అక్షరాల పన్నెండు లక్షల పదహారు వేల ఎనిమిది వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది. ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయబడినది.

**స్థిరాస్తి యొక్క వివరములు**

తనఖా ఆస్తులు: విజయనగరం జిల్లా, విజయనగరం మండలం, దుప్పాడ గ్రామం & గ్రామ పంచాయితీ, ఎస్.నెం.49/13, డి.నెం.18-ఎస్1 లోని 200.00 చ.గ.ల మొత్తంలో 33.33 చ.గ.ల విస్తీర్ణంతో గల నారాయణ సదన్ (సాయి ఎన్‌క్లేవ్) రెండవ అంతస్తు నందు గల నివాస ఫ్లాట్ నెం.ఎస్-1. ఆస్తి (ఫ్లాట్)కు హద్దులు : తూర్పు: బెవారా పైడి రాజు గారి ఫ్లాట్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.ఎస్-2, ఉత్తరం : కామన్ కారిడార్. ప్రక్కనే ఉన్న ఆస్తికి (అపార్ట్‌మెంట్) హద్దులు : తూర్పు : ఖాళీ స్థలం, దక్షిణం : ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం : వల్లిరెడ్డి సత్యారావు గారి స్థలం. ఆస్తి యజమాని: బెవారా మహేష్ నాయుడు.

తేది : 05-02-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్



ఇండియన్ బ్యాంక్ | ఎల్‌టిబి రోడ్డు బ్రాంచ్, విజయనగరం

లోయర్ ట్యాంక్ బండ్ రోడ్డు, పిఎస్ఎన్ ఎస్టేట్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002. ఫోన్ : 08922 275388

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : ఋణగ్రహీత /తనఖాదారు(లు): బెవారా మహేష్ నాయుడు, డి.నెం.18-ఎస్2, నారాయణ సదన్ (సాయి ఎన్‌క్లేవ్), దుప్పాడ గ్రామం, విజయనగరం.

డియర్ సర్ / మేడమ్

విషయం : బెవారా మహేష్ నాయుడు, లోన్ ఖాతా నెం.50457511219, ఇండియన్ బ్యాంక్, ఎల్‌టిబి రోడ్డు, విజయనగరం బ్రాంచ్- గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లక్షలలో) | తేది:05-02-2025 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | Retail TL- ASHIANA HSG FL | 50457511219 | రూ.13,00,000/- | రూ.12,28,136/- |

మీలో చెల్లించవలసిన బకాయి తేది:05-02-2025 నాటికి రూ.12,28,136/- (అక్షరాల పన్నెండు లక్షల ఇరవై ఎనిమిది వేల నూట ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) సదరు సొమ్ము పై తేది:06-02-2025 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకాదు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా తేది:05-02-2025 నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:05-02-2025 నాటికి రూ.12,28,136/- (అక్షరాల పన్నెండు లక్షల ఇరవై ఎనిమిది వేల నూట ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు పంపినప్పటికీ బట్వాడా కాక తేది.28.02.2025న మాకు తిరిగి వచ్చినది. తేది:06.02.2025 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో తేది.05.02.2025 నాటికి చెల్లించవలసిన రూ.12,28,136/- (అక్షరాల పన్నెండు లక్షల ఇరవై ఎనిమిది వేల నూట ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది. ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయబడినది.

**స్థిరాస్తి యొక్క వివరములు**

తనఖా ఆస్తులు: విజయనగరం జిల్లా, విజయనగరం మండలం, దుప్పాడ గ్రామం & గ్రామ పంచాయితీ, ఎస్.నెం.49/13, డి.నెం.18-ఎస్2 లోని 200.00 చ.గ.ల మొత్తంలో 33.33 చ.గ.ల విస్తీర్ణంతో గల నారాయణ సదన్ (సాయి ఎన్‌క్లేవ్) రెండవ అంతస్తు నందు గల నివాస ఫ్లాట్ నెం.ఎస్-2. ఆస్తి (ఫ్లాట్)కు హద్దులు : తూర్పు: ఫ్లాట్ నెం.ఎస్-1, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: మెట్లు కొంతమేర మరియు వరండా కొంతమేర, ఉత్తరం : కామన్ కారిడార్. ప్రక్కనే ఉన్న ఆస్తికి (అపార్ట్‌మెంట్) హద్దులు : తూర్పు : ఖాళీ స్థలం, దక్షిణం : ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం : వల్లిరెడ్డి సత్యారావు గారి స్థలం. ఆస్తి యజమాని: బెవారా మహేష్ నాయుడు.

తేది : 05-02-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్

